# ప్రాంతీయ అసమానతలు ప్రత్యేక తెలంగాణ



## సి.హెచ్. హనుమంతరావు


అనువాదం
ఇ. రేవతి
మామిడి భరత్ భూషణ్

# ప్రాంతీయ అసమానతలు

# ప్రత్యేక తెలంగాణ


## సి.హెచ్. హనుమంతరావు

తెలుగు

ఇ. రేవతి

మామిడి భరత్ భూషణ్



హైదరాబాద్ బుక్ ట్రస్ట్

ప్రొ. బి. జనార్దన్ రావు మెమోరియల్ ఫౌండేషన్

ధర రూ : 70/-

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2007

పునర్ముద్రణ : 2009

ప్రతులకు వివరాలుకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్,
ప్లా ట్ నెం85, బాలాజీనగర్,
గుడిమల్కాపూర్, హైదరాబాద్ 28.
ఫోన్ 23521849

ముద్రణ : నవ్య ప్రింటర్స్, సోమాజి గూడ, హైదరాబాద్. ఫోన్ :2331414

# విషయ సూచిక

**అనువాదకుల మాట**

**పరిచయం**

**ప్రాంతీయ అసమానతలు**

1 భారతదేశంలో ఆర్థికాభివృద్ధి - పెరుగుతున్న ప్రాంతీయ వ్యత్యాసాలు 9

2 పేదరికం- అభివృద్ధి భారతదేశంలో అల్పాభివృద్ధి ప్రాంతాల లక్షణాలు 18

3 ప్రాంతీయ అసమానతల నిర్మూలనకు, అభివృద్ధికి ప్రణాళికలు- బీహారు నేపథ్యం 34

4 గిరిజన ప్రాంతాల అభివృద్ధి - బస్తర్ సందర్భం 42

**చిన్న రాష్ట్రాల ఆవశ్యకత**

5 చిన్న రాష్ట్రాల సహేతుకత- కొత్త దృక్కోణాలు 47

6 ఉత్తరాఖండ్- ప్రత్యేక రాష్ట్రావశ్యకత 56

**ప్రత్యేక తెలంగాణ - ఆవశ్యకత**

7 తెలంగాణాకై వివిధ రంగాల ప్రణాళిక 65

8 తెలంగాణ బడ్జటరీ మిగులు 75

9 తెలంగాణ - స్వయంపాలన 95

10 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు - ఏకైక ప్రత్యామ్నాయం 103

# అనువాదకుల మాట

'ప్రాంతీయ అసమానతలు, ప్రత్యేక తెలంగాణ' అనువాదం వెనుక ఒక ప్రత్యేకమైన నేపథ్యం వుంది. నేటి తెలుగు సమాజంలో ప్రత్యేక తెలంగాణ నినాదం సంతరించుకొన్న ప్రాముఖ్యత, రాష్ట్ర భవితవ్యాన్ని ప్రభావితం చేయడంలో తెలంగాణ ఉద్యమానికున్న విశిష్టతతో పాటు దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఆవశ్యకత గురించి కొనసాగుతున్న చర్చలే ఈ అనువాద ప్రచురణకు ప్రేరణ.

భారతదేశంలో పెల్లుబికిన సామాజిక ఉద్యమాల్లో దీర్ఘ కాలంగా సాగుతున్న ఉద్యమాల్లో ఒకటిగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలను చెప్పుకోవచ్చు. వలసవాద కాలంలోని బ్రిటీష్ ప్రయోజనాలలో మూలాలు కలిగి , స్వాతంత్ర్యానంతరం వెల్లివిరిసిన అభివృద్ధి క్రమంలో మరింత తీవ్రమైన అసమానతలకు నిరసనగా ఈనాటి వరకు తమ వాణిని బలంగానే వినిపిస్తున్నాయి ఈ ఉద్యమాలు. అభివృద్ధి అసమానతలు సహజమే అయినప్పటికీ, భౌగోళిక పరిస్థితులవల్ల చారిత్రక పరిస్థితులవల్ల ఏర్పడినవైనప్పటికీ, రాజ్య నిర్దేశిత అభివృద్ధి పథంలో ఇవి సమసిపోకపోగా, సరళీకరణానంతర కాలంలో మరింత జటిలమయినాయి. ఈ కారణంగానే ఆర్థిక అసమానతలకు లోనయిన ప్రాంతాలు, అల్పాభివృద్ధి కలిగిన ప్రాంతాలు నేటి వరకు కూడా ఆర్థిక అభివృద్ధికి, వృద్ధికి ఆవలిగానే వుండిపోయాయి.

అల్పాభివృద్ధిగల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అరకొర వనరుల కెటాయింపు, అసమర్ధ పాలన వ్యవస్థలు, దిగువ స్థాయి వికేంద్రీకరణ లేకపోవడం వలన, ప్రాంతీయ అసమానతలు తగ్గలేదని ప్రస్తుత వ్యాసాలు తేటతెల్లం చేస్తాయి. అభివృద్ధి దిశవైపు అల్పాభివృద్ధిగల ప్రాంతాలను నడిపించడానికి స్థానిక వనరుల (మానవ, భౌతిక) ఆధారంగా ప్రణాళికలు రూపొందించటం, తగిన పాలన వ్యవస్థలో సందర్భానుసారంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకై తక్షణమే క్రియాత్మక చర్యలు చేపట్టడమే పరిష్కారంగా ఈ వ్యాసాలు తెలియచేస్తాయి.

అభివృద్ధి అసమానతలుగల అన్ని ప్రాంతాలు వేర్పాటు ఉద్యమాలకు నెలవుకాలేదు. అదే విధంగా ప్రాంతీయ అసమానతలకు గురైన అన్ని

ప్రాంతాలు ఒకే రీతిలో లేవు. చారిత్రక కారణాల వల్ల కొన్ని నిర్దిష్ట ప్రాంతాలు మొత్తంగా అభివృద్ధికి దూరమైతే (బీహారు), పెద్ద రాష్ట్రాల్లో భాగంగా అభివృద్ధికి దూరమయి ఉప ప్రాంతీయ భావనకు లోనయినవి మరికొన్ని (ఉత్తరాఖండ్, విదర్భ, తెలంగాణ). రెండు శతాబ్దాలుగా భిన్న రాజ్య వ్యవస్థల క్రిందనున్నవేరు వేరు రాష్ట్రాలను ఒకే భాష కారణంగా ఏకంచేసిన నేపద్యం గల ప్రాంతాలూ వున్నాయి (తెలంగాణ). అయితే ఈ ప్రాంతాలన్నింటికీ 'వెనకబాటుతనం' ముఖ్య లక్షణం. 'వెనకబాటు తనం' వెనుక సహజసిద్ధ లక్షణాలే కాక రాజ్య / ప్రభుత్వ నిర్లక్ష్యం, పక్షపాత వైఖరులు, నిర్ణయాధికారం లేకపోవడం కారణాలుగా కూడా వుంటాయి. 'ప్రణాళికా రచన' లో రాజకీయాలు ఇమిడి వుంటాయన్న రచయిత విశ్లేషణ ఈ అంశాన్ని స్పష్టంగా చెపుతుంది.

చిన్న రాష్ట్రాల ఉనికికి సంబందించిన చర్చ పాతదే అయినప్పటికీ, క్రొత్తగా ఏర్పడిన రాష్ట్రాల అనుభవాలు ఒక వైపు ప్రపంచీకరణ సరళీకరణ వాదనల నేపథ్యంలో క్రొత్త దృక్కోణాలను సంతరించుకున్నది. పెద్ద రాష్ట్రాల్లో ద్రవ్య వనరుల పంపిణి కన్నా కేంద్ర - రాష్ట్ర సంబంధాల ద్వారా వుండే పంపిణి సమత్వాన్ని పెంచేదిగానూ, పాలనా సామర్ద్యం పెంచడానికి అనుకూలంగానూ వుంటుంది. ఈ విషయం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ ఉత్తరాఖండ్ లో స్పష్టంగా కనబడుతున్నది.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అన్ని రాష్ట్ర ఉద్యమాల్లోకి దీర్ఘ కాలంగా కొనసాగుతున్నది. తెలంగాణ ప్రాంత పరిరక్షణకు, సర్వతో ముఖాభివృద్ధికి ఎన్ని ఒప్పందాలు చేసుకున్నా, ఎన్ని వ్యవస్థలను ప్రవేశపెట్టినా అన్ని ప్రయత్నాలు విఫలమైనాయనేది తెలంగాణ అనుభవం. ఉమ్మడి రాష్ట్ర రాజకీయార్ధికవ్యవస్థ అంతా నిర్ణయాధికారం చుట్టూ పరిభ్రమిస్తున్నది. నిర్ణయాధికారం లేకపోబట్టే తెలంగాణ ప్రాంత మిగులు తెలంగాణలో ఖర్చుకాదు, ప్రాంత వెనకబాటుతనం కారణంగా వచ్చే వనరులు తెలంగాణ కోసం ఖర్చుకావు. అధికారగణానికి ప్రజలకు వుండాల్సిన 'సహజ సంబంధం' లోపిస్తున్నది. 'ఆర్గానిక్ లింక్' లేదు కనుక ప్రాంత అభివృద్ధి పట్ల, ప్రజల పట్ల అవశ్యమైన నిబద్దత కొరవడుతుంది. అవస్థాపన మీద అభివృద్ధి ప్రాజక్టుల మీద ఖర్చు చేయడంలో జరిగిన జాప్యం వలన ఎంత నష్టం వాటిల్లుతుందో మూడవ ప్రణాళికలో స్పష్టంగానే ఉద్ఘాటించారు. ఈ విషయాన్ని 'తెలంగాణ బడ్జటరీ మిగులు' వ్యాసంలో రచయిత మరింత స్పష్టం చేస్తారు - 'జరగవలసిన పెట్టుబడి జరగనప్పుడు తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో విధాలుగా

పొందవలసిన ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను పొందలేకపోవడం తీరని నష్టంగా చూడాలి'.

తెలంగాణ కై వివిధ రంగాల ప్రణాళిక వ్యాసం యాభై ఏండ్ల ముందున్న పరిస్థితిని వివరిస్తుంది. అయినా ఆనాడు ప్రస్తావించిన అంశాలు ఈనాటికీ ఇంకా ప్రశ్నలుగానే మన ముందున్నాయి. భవిష్యత్ తెలంగాణ రాష్ట్రానికి ఇది 'విజన్ డాక్యుమెంట్' గా కూడా వర్తిస్తుంది. అన్ని ప్రయోగాలు జరిగి, విఫలమైన పరిస్థితిలో తెలంగాణకు స్వయంపాలన ఒక్కటే ప్రత్యామ్నాయం. తెలంగాణ రాష్ట్ర డిమాండ్ తప్ప మరే ప్రత్యామ్నాయం ప్రజలకు లేదు.

ఈ సంకలనంలోని వ్యాసాలు హనుమంతరావు గారు 1969 నుండి వ్రాసినవైనా వాటిలోని అంశాలు ఈ నాటికీ వర్తిస్తాయి. ఆనాడు ప్రాంతీయ ఉద్యమ రూపంలో నున్నవి కొన్ని ఈ నాటికి క్రొత్త రాష్ట్రాలుగా రూపుదిద్దుకున్నాయి. ఇంకా కొన్ని ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ఉద్యమిస్తూనే వున్నాయి. క్రొత్తగా ఏర్పడిన రాష్ట్రాల అనుభవాలు ఖచ్చితంగా చిన్న రాష్ట్రాల వలన ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేస్తున్నాయి. చిన్న రాష్ట్రాల అనుభవాలు, ఇంకా ఉద్యమిస్తున్న ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు ఇంకా బలం చేకూరుస్తాయని ఆశిద్దాం.

మా అనువాద ప్రతిపాదనను సహృదయంతో అంగీకరించి, మొదటి నుండి చివరి వరకు ప్రతి వ్యాసం సునిశితంగా పరిశీలించి, తగిన సలహాలను అందచేసిన శ్రీ సి.హెచ్. హనుమంతరావు గారికి మా హృదయ పూర్వక ధన్యవాదాలు. మిత్రులు ప్రొ యం. కోదండరాం (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ప్రొ ఎస్. గాలబ్ (సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్) గార్లు ఈ ప్రయత్నంలో ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు. వారికి మాకృతజ్ఞతలు. ఎంతో ఓర్పుగా ప్రతులను సమయానికి అందించిన ఎ. రమాదేవికి మా కృతజ్ఞతలు. ఈ పుస్తక సహ ప్రచురణ బాధ్యత తీసుకున్న హైదరాబాద్ బుక్ ట్రస్ట్ వారికి, ప్రొ బి.జనార్ధన్‌రావు మెమోరియల్ ఫౌండేషన్ వారికి మా కృతజ్ఞతలు.

అక్టోబర్, 2007 — ఇ.రేవతి, మామిడి భరత్ భూషణ్.
హైదరాబాద్, తెలంగాణ

# పరిచయం

ప్రణాళికా కాలం మొత్తంగా 'అభివృద్ధి ప్రక్రియలో ఏర్పడే ప్రాంతీయ అసమానతల సమస్య' ప్రధాన దృష్టిని ఆకర్షించింది. ఈ అసమానతలకు మూలాలు స్వాతంత్ర్య పూర్వ దశలో వున్నాయన్నది విదితమే. సహజ వనరుల లభ్యత / కొరత, భూయాజమాన్య పద్ధతుల్లో నున్న తేడాలు, పెట్టుబడి తీరుతెన్నులు, వివిధ రకాలుగానున్న పరిపాలనా వ్యవస్థలు, అసమానతలకు తావిచ్చిన అంశాలే. వలసవాద ప్రభుత్వాల రాచరికపు రాజ్యాల అవసరాలకనుగుణంగా మలచబడిన వ్యవస్థలే.

స్వాతంత్ర్యానంతర కాలంలో ప్రజాస్వామ్యయుతమైన ప్రణాళిక ప్రక్రియ వెనకబడిన ప్రాంతాల్లోని ప్రజల్లో ఉత్సుకతను, ఆశలను రేకెత్తించింది. ఈ ప్రాంతాల్లో భూసంస్కరణలు, అవస్థాపన అభివృద్ధికి అధిక ప్రాధాన్యత లభించింది. తూర్పు రాష్ట్రాలు, కరువు పీడిత ప్రాంతాలు, ఇంకా గిరిజన, అటవీ ప్రాంతాల అభివృద్ధికై అనేక పధకాలు ప్రారంభమయినాయి.

ప్రణాళిక, విత్త సంఘాలద్వారా అల్పవృద్ధిలో వున్న రాష్ట్రాలకు విత్త బదిలీలు జరిగాయి. అయితే ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు పరిమితులు వుంటాయి. కాబట్టి ఆర్ధికాభివృద్ధిలో అంతర్రాష్ట్ర వైవిధ్యాలు అదే విధంగా కొనసాగుతున్నాయి, ఇంకా కొన్ని సందర్భాల్లో పెరిగినాయి కూడా. ఈ తారతమ్యాలను చారిత్రాత్మక పరిస్థితుల వల్ల ఏర్పడ్డాయని చెప్పుకుంటున్నప్పటికీ, స్వాతంత్ర్యానంతర కాలంలో అభివృద్ధి అంతరాలను తగ్గించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయినాయని కూడా చెప్పుకోవాలి.

పైన చెప్పుకున్న కారణాలవల్లనే పెద్ద రాష్ట్రాల్లోనున్న వివిధ ప్రాంతాలమధ్య ఆర్థిక అసమానతలు అదే విధంగా వుండి పోయాయి. ముఖ్యంగా రాజకీయ ప్రాబల్యం లేనటువంటి వెనకబడిన ప్రాంతాలకు ప్రభుత్వ పెట్టుబడులు, ఉపాధి వంటి కీలక అంశాల్లో నిర్ణయాధికారం వుండదు. ఇలాంటి సందర్భాల్లో అభివృద్ధి అసమానతలు పెరిగిన దాఖలాలు కూడా వున్నాయి. అందుకే వెనకబడిన ప్రాంతాలున్న రాష్ట్రాల్లో ప్రాంతీయ ఘర్షణలు, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ఉద్యమాలు తలెత్తుతున్నాయి. ఉత్తరాంచల్, జార్ఖండ్, చత్తీస్ గడ్ వంటి కొత్త చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఇందుకు తార్కాణం.

ఉదారవాద విధానాల అమలు తర్వాత కాలంలో అంతర్రాష్ట్ర అభివృద్ధి వ్యత్యాసాలు బాగా పెరిగాయి. అభివృద్ధి క్రమంలో వెనుకనున్న రాష్ట్రాలకన్నా సాపేక్షికంగా ఎక్కువ అభివృద్ధిని సాధించిన రాష్ట్రాల్లోనే స్థూల దేశీయోత్పత్తిలో వేగవంతమైన పెరుగుదల కనిపించింది. పారిశ్రామిక వసతులు, ద్రవ్య సేవలు మెరుగ్గావున్న రాష్ట్రాలు సహజంగానే ప్రైవేటు పెట్టుబడులను అధికంగా ఆకర్షించగలిగాయి. అలాగే స్థూల దేశీయోత్పత్తిలో వేగవంతమైన వృద్ధిని సాధించగలిగాయి. కాబట్టి సంస్కరణల తర్వాతి కాలంలో ప్రభుత్వ పెట్టుబడుల రేటు తగ్గుదలే రాష్ట్రాలమధ్య వృద్ధిరేట్ల అంతరానికి కారణమయ్యింది. ప్రభుత్వ పెట్టుబడి రేటు ఎక్కువగా వుండివుంటే వెనకబడిన రాష్ట్రాలకు మేలుకలిగేది.

సరళీకృత విధానాల అమలు తర్వాత కాలంలో అభివృద్ధికి సంబంధించిన ప్రాంతీయ అసమానతలను తగ్గించడం ప్రధాన సవాళ్లలో ఒకటిగా నిలిచింది. అల్పాభివృద్ధి వున్న రాష్ట్రాల్లో నున్న అవస్థాపన కొరతలను తొలగించాలి. పెద్ద ఎత్తున ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల సమీకరణకు ప్రణాళికా సంఘం పూనుకోవాలి. అదే వరుసలో అవస్థాపనను సమర్ధవంతంగా నిర్వహించుకునే సంస్థల ఏర్పాటును, పరిపాలన సంస్కరణలను కూడా చేపట్టవలసి వుంటుంది.

ప్రాంతీయ ప్రణాళిక ద్వారా పెద్ద రాష్ట్రాల్లోగల వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి సాధించడంలో విఫలం చెందాయని అనుభవం ద్వారా అర్ధమయ్యింది. విభిన్న ప్రాంతాలు కలిగివున్న రాష్ట్రంలో 'ప్రణాళికా రచన' లో రాజకీయాలు ఇమిడి వుంటాయి. ప్రాంతీయ బోర్డులను స్థాపించి, రాష్ట్ర గవర్నరుకు వాటి ప్రగతిని సమీక్షించే అధికారాన్ని రాజ్యాంగం ద్వారా ఇచ్చినప్పటికి వీటి వలన ప్రాంతీయ అభివృద్ధి జరగలేదనే వాస్తవానికి మహారాష్ట, గుజరాత్ రాష్ట్రాలు మంచి ఉదాహరణ. వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణ, విదర్భలకు ప్రత్యేక రాష్ట్ర హోదా అవసరాన్ని ఈ అనుభవం నొక్కి చెపుతున్నది.

ఈ పుస్తకంలోని వ్యాసాలను 1969 లో మొదలుకొని వివిధ సందర్భాలలో వ్రాసినటువంటివి. తెలంగాణలో నేడు జరుగుతున్న పరిణామాల దృష్ట్యా వీటిని తెలుగులోకి తీసుకు రావడం జరుగుతున్నది. తెలుగు పాఠకులకు వీటిని అందించాలని సూచించి, నిశితంగా అనువదించిన డా. ఇ. రేవతి, యం. భరత్ భూషణ్ గార్లకు నా కృతజ్ఞతలు.

అక్టోబర్, 2007 సి.హెచ్. హనుమంతరావు

# 1. ఆర్థికాభివృద్ధి - పెరుగుతున్న ప్రాంతీయ వ్యత్యాసాలు

1990 దశకం నుండి ప్రారంభమైన ఆర్థిక సంస్కరణల తర్వాత రాష్ట్రాల మధ్య స్థూల రాష్ట్ర ఆదాయం పెరుగుదలలో వ్యత్యాసాలు అధికమైనాయి. 1980 దశాబ్దం కన్నా 1990 దశాబ్దం లో ఈ వ్యత్యాసాలు మరింతగా పెరిగాయి. పేద రాష్ట్రాలతో పోలిస్తే ధనిక రాష్ట్రాలు అధిక వృద్ధిని సాధించాయి. పేద రాష్ట్రాలలో జనాభా పెరుగుదల అధికంగా వుండబట్టి తలసరి స్థూల రాష్ట్ర ఆదాయం పెరుగుదలలో వ్యత్యాసాలు కొట్టవచ్చినట్లు వున్నాయి. సంస్కరణల తర్వాత కాలంలో ఆర్థిక వృద్ధిలో వ్యత్యాసాలు పెరిగినట్లు అనిపించినప్పటికీ వీటి మూలాలు అంతకు ముందు కాలం నుండే వున్నాయి. ఉదాహరణకు 1960 దశాబ్దపు తొలి సంవత్సరాల్లో ధనిక రాష్ట్రాలయిన పంజాబ్, మహరాష్ట్ర, గుజరాత్‌ల సగటు తలసరి స్థూల రాష్ట్ర ఆదాయం అట్టడుగు నాలుగు రాష్ట్రాలయిన బీహార్, ఉత్తర్ ప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌ల కన్నా 80 శాతం ఎక్కువగా వుంది. 970 దశకం వరకు ఈ వృద్ధి అసమానత 125 శాతం వద్ద వుండగా, 1980 దశకానికి ఇది 100 శాతానికి పడిపోయింది. అయితే 1990 దశాబ్దపు చివరి సంవత్సరాలకల్లా మళ్లీ రాష్ట్రాల మధ్య వృద్ధి వ్యత్యాసాలు 200 శాతానికి పెరిగాయి.

దేశంలోని సగటు తలసరి స్థూల రాష్ట్ర ఆదాయంకన్నా తక్కువగా వున్న రాష్ట్రాల్లో దేశ జనాభాలో దాదాపు 60 శాతం నివసిస్తున్నారు. అంతేకాక దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన జీవించే వారిలో 75 శాతం ఈ రాష్ట్రాల్లో నివాసముంటున్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనకబడిన వర్గాలయిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభాలో 60 శాతం ఇక్కడే నివసిస్తున్నారు. కనుక దీర్ఘకాలంలో దేశంలో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఇంకా ఎంతో వాడుకోని సామర్థ్యం వున్న ఈ ప్రాంతాలను అభివృద్ధి పరచవలసి వస్తుంది. జాతి సమగ్రతకు, ప్రాంతీయ, సామాజిక సమత్వానికి ఇది ఎంతో అవసరం.

రాష్ట్రాల మధ్య ఇంతగా పెరుగుతున్న వ్యత్యాసాలకు మూలకారణాలను విశ్లేషించాల్సి వుంటుంది. ఇందుకు మొత్తం ఉత్పత్తిలో వివిధ రంగాల కూర్పు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=741**

* * *